నవతరం
RNI NO. APTEL/2014/58326
తెలుగు దినపత్రిక
సంపుటి : -13 సంచిక : 79 ఎడిషన్ ఇన్‌ఛార్జ్ : నవచైతన్య శిరిగిరి
శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం రాజమండ్రి
14-01-2026 బుధవారం వెల : 1 /- పేజీలు : 4

# దారి చూపిన దీపం ఆరిపోయింది











ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఈరోజు ఒక దీపం ఆరిపోయింది.కానీ ఆ దీపం వెలిగించిన వెలుగు, చూపిన దారి, నాటిన విలువలు మాత్రంఈ నేలపై తరతరాల పాటు మార్గదర్శకంగా నిలవబోతున్నాయి.నిస్వార్థ రాజకీయాలకు ప్రతీకగా, నిజాయితీకి చిరునామాగా,ప్రజాసేవనే తన జీవిత లక్ష్యంగా మలచుకున్నమాజీ మంత్రి, సీనియర్ తెలుగుదేశం పార్టీ నేతకీర్తిశేషులు గుండ అప్పలసూర్యనారాయణ ఈ నెల 12 తేది సోమవారం సాయంత్రం 6:40 గంటలకుపరమపదించారు.ఆయన భౌతికంగా ఈ లోకాన్ని విడిచినా,ఆయన ఆలోచనలు, విలువలు, సేవలు మాత్రంశ్రీకాకుళం జిల్లా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయి.ఇది కేవలం ఒక నాయకుడి మరణం కాదుఒక రాజకీయ సంస్కృతికి జరిగిన నష్టంగా రాష్ట్రం భావిస్తోంది

- సిద్ధాంతాలకు నిలువెత్తు సాక్షి ఇకలేరు
- ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఒక విలువైన యుగానికి ముగింపు
- నిస్వార్థ రాజకీయాలకు నిర్వచనంగా నిలిచిన నాయకుడు
- పదవులు కాదు ప్రజలే ఆయన రాజకీయాలకు కేంద్రబిందువు
- నాలుగు దశాబ్దాల ప్రజాసేవ మచ్చలేని రాజకీయ జీవితం
- అధికారంలో ఉన్నా, లేకున్నా ఒకేలా నిలిచిన వ్యక్తిత్వం
- ఆరోపణల రాజకీయాల్లోనూ అవినీతి మచ్చ లేని నేత
- పార్టీ మారని అరుదైన రాజకీయ స్థిరత్వానికి ప్రతీక
- మాట ఇచ్చారంటే పని అయిపోయినట్టే అన్న ప్రజల విశ్వాసం
- ప్రత్యర్థులే ..... శత్రువులు మాత్రం లేరు
- క్రమశిక్షణ, సమయపాలన, నిరాడంబరతకు నిలువెత్తు ఉదాహరణ
- మంత్రి పదవిలోనూ సామాన్యుడిలా ప్రజల మధ్యే జీవితం
- కుటుంబ రాజకీయాల్లోనూ విలువలే మార్గదర్శకం
- అభివృద్ధి వెనుక పేరు కాదు బాధ్యతే లక్ష్యం
- వేలాది ప్రజల మధ్య సాగిన అంతిమయాత్ర
- చరిత్రలో నిలిచే ఘట్టంగుండ అప్పలసూర్యనారాయణ ఒక వ్యక్తి కాదు, ఒక ప్రమాణం

**నవతరం- శ్రీకాకుళం**

రాజకీయమంటే ఈరోజు హంగు, ఆర్భాటం, అధికార దర్పం,ఆరోపణలుప్రత్యారోపణలు, వ్యక్తిగత దూషణలు అన్న భావనలే ఎక్కువ.అలాంటి కాలంలో రాజకీయమంటే ప్రజల పట్ల బాధ్యత, సేవ, నిబద్ధత, సహనం అనితన జీవితం ద్వారా నిరూపించిన అరుదైన నాయకుడు గుండ అప్పలసూర్యనారాయణ.ఆదివారం మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో అరసవల్లిలో తన స్వగృహంలో ప్రమాదవశాత్తూ జారి పడటంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే కుటుంబ సభ్యులు, అభిమానులు ఆయనను శ్రీకాకుళంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఐసీయూలో వెంటిలేటర్‌పై చికిత్స అందించినా,వైద్యులు ఎంత ప్రయత్నించినా సోమవారం సాయంత్రం ఆయన ప్రాణాలు విడిచారు. ఈ వార్త వెలువడగానే శ్రీకాకుళం జిల్లా మొత్తం శోకసంద్రంగా మారింది.గ్రామగ్రామానా కన్నీళ్లు, నగరమంతా విషాద ఛాయలు అలుముకున్నాయి. అంతిమయాత్ర ప్రజల గుండెల్లో నిలిచే దృశ్యం. నిన్నటి విషాదాన్ని మోస్తూ, ఈ రోజు ఆయన అంతిమయాత్ర చరిత్రలో నిలిచిపోయే ఘట్టంగా మారింది.అరసవల్లిలోని ఆయన స్వగృహం నుంచి ప్రభుత్వ లాంఛనాలతో ప్రారంభమైన అంతిమయాత్రకు వేలాది మంది ప్రజలు తరలివచ్చారు. వృద్ధులు, యువత, మహిళలు, రైతులు, కార్మికులు, విద్యార్థులు ఎవ్వరినీ ఆపలేకపోయింది. పార్టీలు, వర్గాలు, రాజకీయ భేదాలు అన్నీ కరిగిపోయాయి. తెలుగుదేశం పార్టీ నేతలతో పాటువైసీపీ, ఇతర పార్టీల నాయకులు సైతం కన్నీటితో నివాళు లర్పించారు. ఇది కేవలం ఒక మాజీ మంత్రికి జరిగిన అంతిమయాత్ర కాదు. ప్రజలు తమను వదిలి వెళ్లిన ఒక నిజమైన నాయకుడికి ఇచ్చిన గౌరవభరితమైన వీడ్కోలు.రాజకీయ జీవితం నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనం.1981లో శ్రీకాకుళం మున్సిపల్ కౌన్సిలర్‌గా తన రాజకీయ ప్రయాణాన్ని ప్రారంభించిన గుండ అప్పలసూర్యనారాయణ, అదే ఏడాది వైస్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు.1985లో ఎన్టీఆర్ పిలుపుతో తెలుగుదేశం పార్టీలో చేరిన ఆయన, అదే ఏడాది ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 1985 నుంచి 1999 వరకు నాలుగు సార్లు వరుస విజయాలతో శ్రీకాకుళం నియోజకవర్గాన్ని టీడీపీకి కంచుకోటగా మార్చారు. మంత్రి పదవి ఆయనకు గర్వం కాదు, బాధ్యతగా మాత్రమే అనిపించింది. మంత్రి అయినా సామాన్యుడే. 1989లో మహిళా, బీసీ, ఎస్సీ, సాంఘిక సంక్షేమ శాఖలతో పాటు కరువు శాఖ మంత్రిగా పనిచేశారు.మంత్రి అయినా ఆయన జీవనశైలి మారలేదు. భద్రతా వలయాల వెనుక దాక్కోలేదు.ప్రజల మధ్యే ఉండేవారు.సమస్యలను నేరుగా వినేవారు. చెప్పిన మాటకు కట్టుబడి చర్యలు తీసుకునే నాయకుడు. అందుకే“మాట ఇచ్చారంటే పని అయిపోయినట్టే” అన్న పేరు ఆయనకు వచ్చింది. మచ్చలేని రాజకీయ జీవితంఆరోపణల రాజకీయాల్లో కూడా ఆయన పేరు ఎప్పుడూ మచ్చ పడలేదు. ఒక్క అవినీతి ఆరోపణ లేదు.ఒక్క అక్రమ ఆరోపణ రాలేదు.అందుకే ప్రత్యర్థులు ఉన్నారు గానీ శత్రువులు లేని నాయకుడిగాఅందరి గౌరవాన్ని పొందారు. ఆయన మాటకు పార్టీలకు అతీతంగా విలువ ఉండేది. అభివృద్ధి వెనుక నిలిచిన మౌన శిల్పి నైర వ్యవసాయ కళాశాల, మహిళా పాలిటెక్నిక్ కళాశాల, అంబేడ్కర్ ఆడిటోరియంలు, ఎచ్చెర్ల పీజీ సెంటర్, నాగావళిపై వంతెన, మత్స్యకార గ్రామాల్లో వంతెనలు, వంశధార కుడికాలువ, అనేక విద్యా, సాగునీటి ప్రాజెక్టులు ఇవి ఆయన అభివృద్ధి దృష్టికి నిలువెత్తు సాక్ష్యాలు.అభివృద్ధికి ఆయన పేరు కాదు,ప్రజల అవసరమే లక్ష్యం. కుటుంబంలోనూ విలువలే రాజ్యం భార్య గుండ లక్ష్మీదేవి శాసనసభ్యురాలిగా ఉన్నప్పటికీ,ఆమె అధికారిక వ్యవహారాల్లో ఎప్పుడూ జోక్యం చేయని అరుదైన భర్త ఆయన.రాజకీయాన్ని ఆస్తిగా కాక, బాధ్యతగా చూసే సంస్కారాన్ని తన కుటుంబానికి, తన వారసులకు అందించారు. గుండ అప్పలసూర్యనారాయణఒక వ్యక్తి కాదు ఒక ప్రమాణం. రాజకీయాల్లో నిజాయితీ ఎలా ఉండాలి, నాయకుడు ప్రజలతో ఎలా మెలగాలి,పదవిలో ఉండి కూడా ఎలా స్వచ్ఛంగా ఉండాలి.అన్న ప్రశ్నలకు ఆయన జీవితం పూర్తి సమాధానం.శరీరం ఈ లోకాన్ని విడిచినా, ఆయన పేరు ఆయన విలువలుఆయన ప్రజాసేవశ్రీకాకుళం నేలపై,ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయి.













ఎడిటోరియల్

# మూర్ఖానందం

తరాలుగా
జరిగినదీ..
ఇప్పుడూ
జరుగుతున్నది..

ప్రాచీన భారతంలో సనాతన ధర్మాచారులు చేసినవనే ఇప్పుడూ కోరుకుని ఆనంద నర్తనం చేస్తున్నారు. ఎవరు ఎక్కడుండాలి. ఎవరు ధీరులు, ఎవరు బానిసలు, ఎవరు విద్యకు, పాండిత్యానికి అనర్హులు? అనేది నిర్ధారించి నిలువరించారో, మళ్లీ మొదలేశారు. నాగరికత వీళ్లకు అరిష్టమయినది. ప్రజాస్వామ్యం అంటే ఒళ్లంతా జలధరిస్తుంది. సమానతా, సౌభ్రాతృత్వం అనే పదాలు మన దేశీయమైనవి కావనేది వారి దృఢ అభిప్రాయం. ఇక సెక్యులరిజం అనగానే వారి గొంతులో వెలక్కాయపడుతుంది. బ్రాహ్మణ క్షత్రియులకు తప్ప శూద్రులు, మహిళలకు జ్ఞాన సముపార్జన, విజ్ఞానం అధ్యయనం పాపముతో సమానము. జాతి, మత, కుల వ్యత్యాసములు ఉచ్ఛనీచములు ధర్మ నిర్దేశితములు. సదా వాటి అమలు నేటికినీ అనుసరణీయములు కనుకనే మోడీ రాజ్య భారమును తలకెత్తుకొనియుండెను. ఇది చిన్నవైన ముందు పలుకులు. తత్ఫలిత ఆచరణ దృశ్యమునొకటి పేర్కొనదెను.

అది జంబూ ద్వీపంలోని జమ్మూకాశ్మీరు. వాళ్లు అక్కడ పెద్ద జులూస్ తీస్తున్నారు. పెద్దపెద్దగా నినాదాలు చేస్తున్నారు. తలలకు కాషాయ రుమాళ్లు, భుజాలపై కాషాయ కండువాలు.. నుదుటిపై కుంకుమలు.. చేతుల్లో మిఠాయి పొట్లాలు.. జై శ్రీరాం అంటూ నినాదాలు. ఎక్కడలేనంత సంబరం.. రాజ్యాన్ని గెలిచినంత ఆనందం వారి కళ్లల్లో.. వారి ఆనందానికి కారణమేమిటో తెలుసా? మాతా వైష్ణోదేవి మెడికల్ కళాశాలలో జరిగిన అడ్మిషన్లను రద్దుచేయటం, యాభై మంది భారతీయులు, యువతకు డాక్టరు చదవడానికి వీలులేకుండా రద్దు కాబడటం వారికి ఎనలేని ఆనందం కలుగుతున్నది. ఆ మెడికల్ సైన్స్ కళాశాలలో సీట్ల భర్తీని, కళాశాల అనుమతిని రద్దు చేయాలని తీవ్రంగా ప్రయత్నించి, పోరాడి.. చదువును నిరాకరించాలని డిమాండ్ చేసి విజయం సాధించారు వాళ్లు. వాళ్లకా ఆనందాన్ని అందించిన కేంద్ర ప్రభుత్వానికి, నేషనల్ మెడికల్ కౌన్సిల్‌కి వారు ధన్యవాదాలు తెలిపారు. వారి ఈ విజయోత్సవాలలో పాల్గొన్న కాషాయ సమూహ నాయకులు మాట్లాడుతూ "ఇది హిందూ సమాజపు విజయం"గా అభివర్ణించారు. బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ పరివారమంతా రద్దు అంశాన్ని స్వాగతించాయి.

అసలు విషయమేమంటే, జమ్మూకాశ్మీర్‌లోని మాతా వైష్ణోదేవి కాలేజ్ ఆఫ్ మెడికల్ సైన్స్‌లో వైద్య విద్యను అభ్యసించటానికి అడ్మిషన్లు చేపట్టింది. నీట్ (ఎన్‌ఈఈటీ) ఆధారంగా మెరిట్ విద్యార్థులకు అడ్మిషన్లు ఇచ్చారు. మొత్తం యాభై సీట్లనూ నింపారు. అసలు బాధ ఎక్కడొచ్చిందంటే, యాభై మందిలో నలభైరెండు మంది విద్యార్థులు ముస్లింలు కావటం, వీళ్లకు కంపరమెత్తింది. ఒకరు సిక్కు అయితే ఏడు గురు హిందూ విద్యార్థులున్నారు. 'నలభై రెండు మంది ముస్లిం విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించటమా! ఎంత ధైర్యం..! వాళ్లు చదవటానికి వీల్లేదు. కళాశాలనే రద్దు చేస్తాం' అంటూ తీవ్ర ఆందోళనలు చేసి ఎట్టకేలకు దాన్ని రద్దు చేయించారు. విద్యకు ముస్లింలను దూరం చేయటమే వీరి విజయం. పూర్వంలో శూద్రులకూ, దళితులకు విద్యను దూరం చేసిన ధర్మ సంస్థాపకులే నేడు ఈ పని చేశారు.

ఈ సంవత్సరం నలభైరెండు మంది విద్యార్థులు ముస్లింలై ఉండవచ్చు. వచ్చే సంవత్సరం హిందువులూ పొందవచ్చు. కానీ, ఇప్పుడు వీళ్లు పై చేయి సాధించారని అసలు కళాశాల అనుమతినే రద్దు చేయించడం ఎంత మూర్ఖమైనది! రద్దు చేయటానికి వాళ్లు చూపించిన లేదా చెప్పిన కారణాలు ఫ్యాకల్టీ, వసతి ఏర్పాట్లు సరిగాలేవన్న సాకుచూపారు. కానీ, అక్కడి విద్యార్థులు మాత్రం, మంచి అధ్యాపకులు ఉన్నారని, మాకు అందుబాటులో ఉన్న అవకాశాన్ని ఈ రకంగా రద్దు చేయటం సరికాదని చెబుతున్నారు. మత ప్రాతిపదికన విద్యా అవకాశాలను నిర్ణయించడం సిగ్గుచేటయిన విషయం. ఒకవైపు ఉన్నత విద్యను, పాఠాలను, చరిత్రను విశ్వాసాల ఆధారంగా మార్చేస్తున్న అంధముఖులు, చీకటి నుండి వెలుగులోకి కాకుండా.. వెలుగునుండి చీకటిలోకి పయనిస్తున్నారు. మతం పేరు చెప్పి ప్రజలందరినీ వెనక్కి నడిపించే మూరు?ల పాలన సాగుతున్నది.

ఘనత వహించిన మన నాయకుడు విశ్వగురువుగా తనకు తానే విశేషణాన్ని తగిలించు కొన్నవారి చదువుకు సంబంధించిన డిగ్రీనే రహస్యంతో కూడుకున్నదాయే. విద్యాశాఖను నిర్వహించిన మంత్రి స్మృతి ఇరానీ చదువూ అస్పష్టమైనదే. ఇక వీళ్లకు చదువుకు, విజ్ఞానానికిగల ప్రాధాన్యం ఏమి తెలుస్తుంది? వీరి పరివారమంతా ఇంతే! వాస్తవంగా సచార్ కమిటీ నివేదిక ప్రకారం ముస్లింలు విద్య, ఉద్యోగాల్లో చాలా వెనుకబడి ఉన్నారని తెలిపింది. ఇపుడిపుడే చదువుల్లోకి వస్తున్నవారిని చూసి, ఇంత బెదిరిపోవడమేమిటి? వీళ్లే కాదు, దళితులు చదువుతున్నా, ఆదివాసీలు బతుకుతున్నా సహించలేరు. ఆ 40 మంది విద్యార్థులు ఏమైనా విదేశీయ ఉలా! ఏమిటీ మతతత్వం! మూర్ఖమతుల నుండి ఈ దేశాన్ని కాపాడుకోవాలి!

# అరసవల్లిలో 'సామాన్య' దర్శనానికే పెద్దపీట

- గర్భగుడి ఎదుట నాలుగు వరుసలు..
- ఉత్సవాల నిర్వహణలో లోటుపాట్లు ఉండకూడదు
- కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్




**నవతరం -శ్రీకాకుళం**

అరసవల్లి రథసప్తమి ఉత్సవాల్లో స్వామివారి దర్శనం కోసం సామాన్య భక్తులకు అగ్రతాంబూలం ఇస్తున్నామని గర్భగుడి ఎదుట నాలుగు వరుసల్లో దర్శనం కల్పించడం ద్వారా భక్తులు క్యూ లైన్లలో వేచి ఉండే సమయాన్ని గణనీయంగా తగ్గిస్తామని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ స్పష్టం చేశారు. మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉత్సవాల నిర్వహణపై జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి తో కలసి ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వేడుకల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు ఉండరాదని, ప్రతి సెక్టార్‌లో కీలక శాఖల అధికారులు అందుబాటులో ఉండి పర్యవేక్షించాలని ఆదేశించారు.

దర్శన ఏర్పాట్లపై కలెక్టర్ ప్రత్యేక దిశానిర్దేశం చేస్తూ.. ప్రముఖుల (వీఐపీ) రాక వల్ల సామాన్య భక్తుల క్యూ లైన్లకు ఎక్కడా అంతరాయం కలగకుండా ప్రత్యేక మార్గాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దాతల పాసులు ఉన్నవారికి నేరుగా ప్రవేశం ఉంటుందన్నారు. ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ ఒక ప్రత్యేక వర్గానికి (మత్స్యకారులు, గిరిజనులు, ఇతర రాష్ట్రాల వారు) ప్రాధాన్యం ఇస్తూ ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటు చేయాలని సూచించారు. కేఆర్ స్టేడియంలో చిన్నారుల కోసం 'కిడ్స్ జోన్ణ, అమ్యూజ్‌మెంట్ పార్కును సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. భక్తులకు ఆహారం పంపిణీ చేసే దాతల కోసం (ఫుడ్ డోనర్స్) ప్రత్యేక స్థలాన్ని కేటాయించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.

ఉత్సవాలకు వచ్చే భక్తులకు తాగునీరు పారిశుధ్యం, విద్యుత్ వంటి కనీస సౌకర్యాల విషయంలో రాజీ పడకూడదని కలెక్టర్ అధికారులను హెచ్చరించారు.

క్యూ లైన్ల వద్ద భక్తులకు ఎండ తగలకుండా షేడ్ నెట్లు, చల్లని మజ్జిగ పంపిణీకి ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లా ప్రతిష్టను చాటిచెప్పేలా ఈ రథసప్తమి వేడుకలను దిగ్విజయం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. బందోబస్తుకు అన్ని రకాలుగా సిద్ధంగా ఉన్నామని, భక్తుల రక్షణ కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి సందర్భంగా పేర్కొన్నారు. పోలీస్ శాఖ ఏర్పాటు చేసే పార్కింగ్ స్థలాల్లోనే వాహనం నిలుపదల చేయాలని, విధి నిర్వహణలో ఉన్న పోలీసు సిబ్బందికి భక్తులంతా సహకరించాలని కోరారు. ఈ సమీక్షా సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, జిల్లా రెవెన్యూ అధికారి ఎస్వీ లక్ష్మణమూర్తి, ఆర్డీవో సాయి ప్రత్యూష, డీఎస్పీ వివేకానంద, మున్సిపల్, అరసవల్లి ఆలయ సిబ్బంది, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వముతోనే సమగ్ర గ్రామీణాభివృద్ధి

- వివిధ పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు
- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు.
- సంక్షేమం, అభివృద్ధి సుపరిపాలనే కూటమిప్రభుత్వ ధ్యేయం
- నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించిన మంత్రి.
- రూ. 3 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసిన మంత్రి.
- పారిశుద్ధ్య కార్మికుల సేవలు అమూల్యమైనవి
- సులబ్ కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన



**నవతరం టెక్కలి**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి గ్రామ పంచాయతీలు సమగ్రంగా అభివృద్ధి చెందుతున్నాయని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గంలో మంత్రి విస్తృతంగా పర్యటించి రూ.3కోట్ల వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. సీసీ రహదారుల ప్రారంభం, శంకుస్థాపనలు, పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతూ, అన్ని వర్గాల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందనిఆయన స్పష్టం చేశారు.అలాగే సంక్రాంతి పండుగను పురస్కరించుకుని టెక్కలి పారిశుద్ధ్య కార్మికులకు బట్టలను, నగదు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కొనియాడారు. సంబంధిత శ్రామిక వర్గాల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. కరోనా వంటి సంక్లిష్ట సమయంలో కూడా ప్రాణాలను లెక్కచేయకుండా పారిశుద్ధ్య కార్మికులు సమాజానికి సేవలందించారని వారు గుర్తు చేశారు. తదుపరి కార్యక్రమములో భాగంగా టెక్కలి నియోజకవర్గ కేంద్రంలో ప్రజల సౌకర్యార్థం సులభ్ కాంప్లెక్సు పనులకు శంకుస్థాపన చేశారు. స్థానికుల నుంచి వచ్చిన విన్నపాలను పరిగణించిన మంత్రి అచ్చెన్నాయుడు ఇక్కడ సులభ్ కాంప్లెక్సు నిర్మాణానికి గతంలో హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ, ప్రజల ఇబ్బందులను పరిష్కరిస్తూ.. సంబంధిత పనులకు శంకుస్థాపన చేశారు. ఈ ప్రాంతానికి వచ్చే ప్రయాణికులు సులభ్ కాంప్లెక్స్ నిర్మాణం ఎంతగానో ఉపయోగపడనుంది. అని శంకు స్థాపన నేపథ్యంలో పనులు త్వరితగతిన చేపట్టి పూర్తి చేయాలని సంబంధిత అధికారులను మంత్రి అచ్చెన్న ఆదేశాలు ఇచ్చారు. మంత్రి అచ్చెన్న చొరవపై సర్వత్రా ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. కూటమి నాయకులు కార్యకర్తలు, అధికారులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రథసప్తమి వేడుకలకు జెమ్స్, కిమ్స్ చేయూత

ఉత్సవాల నిర్వహణకు రూ. 2 లక్షల విరాళం అందజేత



**నవతరం -శ్రీకాకుళం**

రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్న అరసవల్లి రథసప్తమి వేడుకలకు దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహకారం అందించడం అభినందనీయమని, ఈ విరాళాలను భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, ఉత్సవాల బ్రాండింగ్ కోసం వినియోగిస్తామని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో జెమ్స్, కిమ్స్ ఆసుపత్రుల ప్రతినిధులు కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. రథసప్తమి ఉత్సవాల నిర్వహణ కోసం కిమ్స్, జెమ్స్ తరపున రెండు లక్షల రూపాయల విరాళాన్ని చెక్కు రూపంలో ఆయనకు అందజేశారు.

?ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ.. సమాజానికి వెలుగునిచ్చే భాస్కరుడి ఉత్సవాల్లో వైద్య రంగం తరపున భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందన్నారు. జిల్లా యంత్రాంగం చేస్తున్న కృషికి తమ వంతు తోడ్పాటును అందిస్తున్నట్లు తెలిపారు. వైద్య సంస్థలు సామాజిక బాధ్యతతో ముందుకు రావడం ఇతర రంగాలకు స్ఫూర్తిదాయకమని కలెక్టర్ ఈ సందర్భంగా కిమ్స్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ గూడెన సోమేశ్వరరావును అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రుల సేవల సమన్వయకర్త డాక్టర్ కల్యాణ్ బాబు, జెమ్స్, కిమ్స్ ఆసుపత్రుల ప్రతినిధులు డాక్టర్ హేమంత్, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ రవి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు



**నవతరం -మందస :**

మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని కాశీబుగ్గ రూరల్ సీఐ తిరుపతిరావు అన్నారు మంగళవారం మందస బస్టాండ్ వద్ద ప్రజలకు అవగాహన కల్పించారు గ్రామాల్లో సంక్రాంతి సందర్భంగా పేకాటలు ఆడినా కోడి పందేలు నిర్వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు మద్యం సేవించి వాహనాలు నడిపితే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు తప్పవని వివరించారు సంక్రాంతి పండగను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో మందస పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ కృష్ణ ప్రసాద్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# సంక్రాంతి పండుగ శోభ పల్లెల్లోనే....




సంక్రాంత్రి తెలుగు ఇంట పెద్ద పండుగ భోగిమంటలు, పిండివంటలు,హరిదాసులు, జంగమ్మ దేవరలు, గంగిరెద్దులు, గాలిపటాలు , రంగవల్లికలు, గొబ్బెమ్మలు ఈ సంబరం అంతా ఇంతా కాదు. అయితే ఇదంతా ఈ మూడు రోజులు కనిపిస్తుంది,కానీ పండుగకే శోభాయ మానంగా నిలిచే ముగ్గు మాత్రం నిత్య నూతనమై ఏడాది పొడుగునా వాకిట్లో నిండుగా కనిపిస్తుంది ముగ్గువేసి ఈ ముత్యాలముగ్గులో శాస్త్రీయ కోణాలు ఉన్నాయి.

ముంగిట్లో ముచ్చటైన రంగవల్లికలు అందం అలాగని పెద్ద పెద్ద ముగ్గులు వేసే సమయం లేదు అనుకునేవారికి సునాయాసంగా మార్కెట్లో పలు రకాలైన రంగవల్లికలు వేయడానికి పరికరాలు దొరుకుతున్నాయి. ముగ్గుల్లో పువ్వుల అలంకరణకు సంబంధించిన వస్తువులు కూడా దొరుకుతున్నాయి.

భారతీయ సంస్కృతీ సంప్రదాయాలను కళ్లకు కట్టే పండుగ సంక్రాంతి. మరే ఇతర పండు గలకు లేని విశిష్టత దీనికి ఉంది. సంక్రాంతి మాత్రమే సౌర గమనాన్ని అనుసరించి వస్తుంది. మిగతా పండుగలన్నీ చాంద్రమానాన్ని అనుస రించి వస్తాయి. భోగి, మకర సంక్రాంతి, కనుమ పేరిట మూడు రోజు లపాటు జరుపుకునే ముచ్చటైన ఈ పండుగ మన సంస్కృతికి ప్రతీ కగా నిలుస్తుంది.

పల్లెల్లో సంక్రాంతి సందర్భంగా హరిదాసుల సందడి, కోడి పందాలు, గాలి పటాలు ఎగరవేయడం, ప్రతి ముంగి టిలోనూ రంగురంగుల ముగ్గులు, కుటుంబ సభ్యులంతా కలుసు కుని ఆనందంగా గడపడం వంటివి కనువిందు చేస్తాయి.
సంక్రాంతి పండుగ అంటే అసలు పల్లెల్లోనే చూడాలి. పట్టణంలో ఏముంది అంతా కృత్రిమమే....పండుగలకు పట్టుకొమ్మలు పల్లెలే....

ఇది సూర్యుని సంక్రమణానికి సంబంధించిన పండుగ కాబట్టి ఆకాశంలో సాగే గ్రహగతుల్ని నేలమీద ముగ్గుల రూపంలో గమ నించే ఏర్పాటుని చేశారు మన ప్రాచీనులు. ఆవుపేడతో అలికిన నేల–ఆకాశానికి సంకేతం. ముగ్గుల్లో వేసే చుక్కలు నక్షత్రాలకి సంకేతం. ముగ్గులోని చుక్కల్ని తీరుగా కలుపుతూ, ప్రతి చుక్కనూ ఓ గడిలో ఉంచడాన్ని 'ముగ్గు'గా పేర్కొంటారు. ఈ విధానమంతా ఏ గ్రహం ఎలా ప్రయాణిస్తుందో, ఖగోళంలో నక్షత్రస్థితి ఎలా ఉంటుందో తెలి యజేయడమే ముగ్గులోని అంతరార్థం.
గ్రహగతిలో ఏ గ్రహం దేనితో మైత్రితో ఉంటుందో, ఏ గ్రహం దేనికి శత్రువో, ఏ గడి దేనికి అనుకూలమో అనే జ్యోతిష పరిజ్ఞానంతో రంగవల్లులు తీర్చిదిద్దేవారు. ముగ్గుల మధ్య గడిలో ఉండే సూర్య గ్రహానికి కుంకుమతో సూర్యునికి ముందుగా ఉండే శనిగ్రహం గడిని నలుపు లేదా నీలిరంగు తో నింపేవారు. ఏ గడిలో ఏ రంగును నింపాలన్న విషయమై ఒక నిర్దిష్టమైన పద్ధతిని పాటిస్తూ ముగ్గులను అలంకరిస్తూ ఉండేవారు ప్రాచీనులు. ఆనాటి సంప్రదా యాన్ని అనుసరిస్తూ ఇప్పటికీ సంక్రాంతి వచ్చిం దంటే చాలు– మగువలు ధనుర్మాసంలో ఒక్కో రోజు ఒక్కో రకం రంగవల్లులను ఇంటిముంగిట తీర్చిది ద్దుతూ తమ కళానైపుణ్యాన్ని చాటుకుంటారు. ముంగిట్లో ముగ్గులు ఇంటికి శోభనివ్వడమే కాదు.. శుభప్రదం కూడా. ఎవరి ఇంటి ముందు ముగ్గులు అలంకరించబడి ఉంటాయో ఆ ఇంట్లోకి లక్ష్మీదేవి నడిచి వస్తుందనేది ఓ విశ్వాసం. మనం రోజూ తినే ఆహారం భూదేవి మనకు ఇచ్చిన వరం. అటువంటి భూమాతను సర్వాంగ సుందరంగా అలంకరించ డమే ముగ్గు వేయడంలోని ఆంతర్యం. ఇంటిముందు ముగ్గు వేయడం పర్యావరణ కోణంలోనూ మంచిదే. వరిపిండితో వేసిన ముగ్గులు చిన్న చిన్న కీటకాలకూ, పక్షులకు ఆహారమవుతాయి. మన భూతదయకు ఇది నిదర్శనంగా నిలుస్తుంది. నడుము వంచి ముగ్గులు వేయడం వల్ల శరీరానికి కొంత వ్యాయామం జరుగు తుంది. రోజూ ముగ్గులు వేయాలన్న సంకల్పం ఉంటే ఉదయాన్నే నిద్ర లేవడం వంటి క్రమశిక్షణ పద్ధతులు అలవడతాయి. రంగురం గుల ముగ్గులు మహిళల్లోని సృజనాత్మకతకు అద్దం పడతాయి. ఇక, మార్గశిర మాసంలో చలికి రకరకాల హానికారక కీటకాలు పుడతాయి. ముగ్గులోని కాల్షియం క్రిమికీటక సంహారానికి తోడ్పడుతుంది. ముగ్గులు వేయడం వెనుక ఇలాంటి ప్రయోజనాలు ఎన్నో దాగి ఉన్నాయి.

ఆర్యభట్ట ఖగోళాన్ని అధ్యాయనం చేసి ముగ్గుల రూపంలో నేలమీద చిత్రించాడట. అప్పటినుంచే ఖగోళ శాస్త్ర రహస్యాలకు ప్రతీ కగా చుక్కలు పెట్టడం, వాటిని వివిధ ఆకారాల్లో కలపడం ద్వారా ముగ్గులను వేస్తున్నారట. జ్యోతిషంలో కనిపించే సూర్యుడు, చంద్రుడు, నక్షత్రాలు, రాశుల చిహ్నాలూ ముగ్గుల్లో కనిపిస్తాయి. గృహవాస్తు, ఆలయవాస్తు, నగర నిర్మాణాల్ని తెలిపే రంగవల్లులూ ఉన్నాయి. ముగ్గులో వైద్యశాస్త్ర ఆనవాళ్లూ ఉన్నాయట. రంగవల్లిలో కిందికి చూపించే త్రిభుజాలు స్త్రీలనీ, పైకి చూపించే త్రిభుజాలు పురుషులనీ, ఈ రెంటినీ కలపడం ద్వారా గీసిన ఆరు కోణాల నక్షత్రం స్త్రీ, పురుషుల కలయికకు సంకేతమనీ నమ్ముతారు. ముగ్గులోని తామరపువ్వు గర్భాన్ని సూచిస్తుందట.

భారతీయ సంస్కృతీ సంప్రదాయాలను కళ్లకు కట్టే పండుగ సంక్రాంతి. మరే ఇతర పండు గలకు లేని విశిష్టత దీనికి ఉంది. సంక్రాంతి మాత్రమే సౌర గమనాన్ని అనుసరించి వస్తుంది. మిగతా పండుగలన్నీ చాంద్రమానాన్ని అనుస రించి వస్తాయి. భోగి, మకర సంక్రాంతి, కనుమ పేరిట మూడు రోజు లపాటు జరుపుకునే ముచ్చటైన ఈ పండుగ మన సంస్కృతికి ప్రతీ కగా నిలుస్తుంది. పల్లెల్లో సంక్రాంతి సందర్భంగా హరిదాసుల సందడి, కోడి పందాలు, గాలి పటాలు ఎగరవేయడం, ప్రతి ముంగి టిలోనూ రంగురంగుల ముగ్గులు, కుటుంబ సభ్యులంతా కలుసు కుని ఆనందంగా గడపడం వంటివి కనువిందు చేస్తాయి.
సంక్రాంతి పండుగ అంటే అసలు పల్లెల్లోనే చూడాలి. పట్టణంలో ఏముంది అంతా కృత్రిమమే....పండుగలకు పట్టుకొమ్మలు పల్లెలే....

ఇది సూర్యుని సంక్రమణానికి సంబంధించిన పండుగ కాబట్టి ఆకాశంలో సాగే గ్రహగతుల్ని నేలమీద ముగ్గుల రూపంలో గమ నించే ఏర్పాటుని చేశారు మన ప్రాచీనులు. ఆవుపేడతో అలికిన నేల–ఆకాశానికి సంకేతం. ముగ్గుల్లో వేసే చుక్కలు నక్షత్రాలకి సంకేతం. ముగ్గులోని చుక్కల్ని తీరుగా కలుపుతూ, ప్రతి చుక్కనూ ఓ గడిలో ఉంచడాన్ని 'ముగ్గు'గా పేర్కొంటారు. ఈ విధానమంతా ఏ గ్రహం ఎలా ప్రయాణిస్తుందో, ఖగోళంలో నక్షత్రస్థితి ఎలా ఉంటుందో తెలి యజేయడమే ముగ్గులోని అంతరార్థం. గ్రహగతిలో ఏ గ్రహం దేనితో మైత్రితో ఉంటుందో, ఏ గ్రహం దేనికి శత్రువో, ఏ గడి దేనికి అనుకూలమో అనే జ్యోతిష పరిజ్ఞానంతో రంగవల్లులు తీర్చిదిద్దేవారు. ముగ్గుల మధ్య గడిలో ఉండే సూర్య గ్రహానికి కుంకుమతో సూర్యునికి ముందుగా ఉండే శనిగ్రహం గడిని నలుపు లేదా నీలిరంగు తో నింపేవారు. ఏ గడిలో ఏ రంగును నింపాలన్న విషయమై ఒక నిర్దిష్టమైన పద్ధతిని పాటిస్తూ ముగ్గులను అలంకరిస్తూ ఉండేవారు ప్రాచీనులు. ఆనాటి సంప్రదా యాన్ని అనుసరిస్తూ ఇప్పటికీ సంక్రాంతి వచ్చిం దంటే చాలు– మగువలు ధనుర్మాసంలో ఒక్కో రోజు ఒక్కో రకం రంగవల్లులను ఇంటిముంగిట తీర్చిది ద్దుతూ తమ కళానైపుణ్యాన్ని చాటుకుంటారు. ముంగిట్లో ముగ్గులు ఇంటికి శోభనివ్వడమే కాదు.. శుభప్రదం కూడా. ఎవరి ఇంటి ముందు ముగ్గులు అలంకరించబడి ఉంటాయో ఆ ఇంట్లోకి లక్ష్మీదేవి నడిచి వస్తుందనేది ఓ

## తెలుగు ఇంట పెద్ద పండుగ మకర సంక్రాంతి



విశ్వాసం. మనం రోజూ తినే ఆహారం భూదేవి మనకు ఇచ్చిన వరం. అటువంటి భూమాతను సర్వాంగ సుందరంగా అలంకరించ డమే ముగ్గు వేయడంలోని ఆంతర్యం. ఇంటిముందు ముగ్గు వేయడం పర్యావరణ కోణంలోనూ మంచిదే. వరిపిండితో వేసిన ముగ్గులు చిన్న చిన్న కీటకాలకూ, పక్షులకు ఆహారమవుతాయి. మన భూతదయకు ఇది నిదర్శనంగా నిలుస్తుంది. నడుము వంచి ముగ్గులు వేయడం వల్ల శరీరానికి కొంత వ్యాయామం జరుగు తుంది. రోజూ ముగ్గులు వేయాలన్న సంకల్పం ఉంటే ఉదయాన్నే నిద్ర లేవడం వంటి క్రమశిక్షణ పద్ధతులు అలవడతాయి. రంగురం గుల ముగ్గులు మహిళల్లోని సృజనాత్మకతకు అద్దం పడతాయి. ఇక, మార్గశిర మాసంలో చలికి రకరకాల హానికారక కీటకాలు పుడతాయి. ముగ్గులోని కాల్షియం క్రిమికీటక సంహారానికి తోడ్పడుతుంది. ముగ్గులు వేయడం వెనుక ఇలాంటి ప్రయోజనాలు ఎన్నో దాగి ఉన్నాయి.



వాకిట వేసే ముగ్గు... నేడు అలంకరణగా మారింది కానీ పూర్వం విశ్వంలోని శక్తులనూ భూమాతను కొలిచేందుకే ముగ్గులేశారట. అందుకే ముగ్గును శుభప్రదంగా భావిస్తారు. వాకిట్లో ముగ్గు కనిపించకపోతే.. ఇంట్లో ఏదో ఆ శుభకార్యం జరిగింది అని పెద్దలు చెప్పేవారు. భిక్షాందేహి అంటూ వచ్చే బిక్షుడు కూడా వాకిట్లో ముగ్గు లేకపోతే బిక్షం తీసుకునేవాడు కాదట. వాకిట్లో ముగ్గు లేకపోతే అశుభానికి సూచన. వివాహాలు, పూజలు, నోములు, వ్రతాలు, పండుగలకి ముగ్గులేస్తారు. ముంగిట వేసే ముగ్గు లక్ష్మీదేవికి ఆహ్వానం అనీ చెబుతారు. ప్రకృతి సహజీవనాన్నీ సూచిస్తుందీ చిత్రలిపి. ముగ్గుపిండిలో కొంతైనా బియ్యప్పిండిని కలిపి వేస్తుంటారు. ఇది చీమలకీ పక్షులకీ ఆహారమవుతుంది. కొన్ని జీవులకైనా ఆహారాన్ని ఇస్తే పుణ్యం దక్కుతుందన్న నమ్మకమే ఈ ఆచారం వెనకున్న మరో కోణం. రంగవల్లికలు... పూర్వికుల దృష్టిలో పవిత్రరేఖలు. వాటిని దాటడానికి దుష్టశక్తులు భయపడతాయనీ, ముగ్గు ఉన్న ఇల్లు సకల సౌభాగ్యాలతో కళకళలాడుతుందనీ అంటారు.

వాకిట వేసే ముగ్గు... నేడు అలంకరణగా మారింది కానీ పూర్వం విశ్వంలోని శక్తులనూ భూమాతను కొలిచేందుకే ముగ్గులేశారట. అందుకే ముగ్గును శుభప్రదంగా భావిస్తారు. వాకిట్లో ముగ్గు కనిపించకపోతే.. ఇంట్లో ఏదో ఆ శుభకార్యం జరిగింది అని పెద్దలు చెప్పేవారు. భిక్షాందేహి అంటూ వచ్చే బిక్షుడు కూడా వాకిట్లో ముగ్గు లేకపోతే బిక్షం తీసుకునేవాడు కాదట. వాకిట్లో ముగ్గు లేకపోతే అశుభానికి సూచన. వివాహాలు, పూజలు, నోములు, వ్రతాలు, పండుగలకి ముగ్గులేస్తారు. ముంగిట వేసే ముగ్గు లక్ష్మీదేవికి ఆహ్వానం అనీ చెబుతారు. ప్రకృతి సహజీవనాన్నీ సూచిస్తుందీ చిత్రలిపి. ముగ్గుపిండిలో కొంతైనా బియ్యప్పిండిని కలిపి వేస్తుంటారు. ఇది చీమలకీ పక్షులకీ ఆహారమవుతుంది. కొన్ని జీవులకైనా ఆహారాన్ని ఇస్తే పుణ్యం దక్కుతుందన్న నమ్మకమే ఈ ఆచారం వెనకున్న మరో కోణం. రంగవల్లికలు... పూర్వికుల దృష్టిలో పవిత్రరేఖలు. వాటిని దాటడానికి దుష్టశక్తులు భయపడతాయనీ, ముగ్గు ఉన్న ఇల్లు సకల సౌభాగ్యాలతో కళకళలాడుతుందనీ అంటారు.

### ముగ్గులు... రకాలు..

చుక్కలు, గీతలు, పువ్వులు, మెలికలు... ఇలా ముగ్గుల్లో బోలెడు రకాలు. ద్రావిడులు చుక్కల ముగ్గులేస్తే, ఆర్యులు గీతల ముగ్గులు వేసేవారట. ఈ రెండింటి సమాహారం మన తెలుగు ముగ్గులు. చుక్కల చుట్టూ ముత్యాల్లా వచ్చేవి ముత్యాల ముగ్గులు. రేఖాగణితంలోని కోణాలను తలపించేవి రత్నాల ముగ్గులు. ఇక, ముగ్గులోని డిజైన్లకు ప్రకృతే స్ఫూర్తి... హంసలు, చిలుకలు, నెమళ్లు, శంఖువులు, పువ్వులు, లతలు... ఎన్నో. వీటిని సందర్భానికి తగ్గినట్లుగా వేస్తుంది భారతీయ మహిళ. సంక్రాంతి ముగ్గుల్లో సూర్యచంద్రులు, ధాన్యం, గోవుమాలక్ష్మి, చెరకు గడలు, పాలు పొంగే కుండలు గీస్తారు. ధనుర్మాసంలో వేసే మెలికల పాములు హేమంతంలో కొంకర్లు తిరిగే చలికి సంకేతం. పెళ్లిళ్లకు–వధూవరుల్ని కూర్చోబెట్టేందుకు వీలుగా పీటపట్టి ముగ్గులు వేస్తారు.

భారతీయ సంప్రదాయంలో మకర సంక్రాంతి పండుగకు విశిష్టస్థానం ఉంది. మనకు ఉన్న పండుగలన్నీ దైవ సంబంధం అయితే ఈ సంక్రాంతి ప్రకృతికి మానవునికీ మధ్య ఉన్న అవినాభావ సంబంధాన్ని సూచించే పండుగ. పట్టణాల్లో ఏముంది... సంక్రాంతి శోభ పల్లెల్లోనే.... పల్లెలే సంక్రాంతి పండుగకు పట్టుకొమ్మలు.

(నవతరం తెలుగు దినపత్రిక, సంపాదకులకు, పాఠకులకు, సిబ్బందికి మకర సంక్రాంతి శుభాకాంక్షలు)



" కావ్యసుధ "
'వాఙ్మయ భూషణ'
" సాహితీ శిరోమణి "
" కవన సాగర "
'ఆధ్యాత్మిక సాహిత్య సామ్రాట్'
" ఆధ్యాత్మిక సాహితీ వ్యాస భూషణ్ "
9247313488 :
హయత్ నగర్ :
హైదరాబాదు

## సంక్రాంతి అంటే..?
## కొత్త అల్లుళ్లు..? కోడి పందేలు..?

ఔను కొందరికి సరదా...
కొందరికి లక్షల జాతర...
అంబరాన్ని తాకే సంబరరౌ
కానీ పాపం కోడిపుంజులకు
అది జీవన్మరణ సమరం...

చట్టాల్ని చుట్టేసి...
ఉత్తర్వుల్ని త్రొక్కేసి...
అవినీతితో చేతులు కలిపి
ప్రాణాలతో పందెం వేసే
ఈ రాక్షస ఆటకు
అనుమతిచ్చిందెవరు..?

యజమాని గెలుపుకోసం
ఋణం తీర్చాలన్న తపనతో
రెక్కలు రెపరెపలాడించి
కాళ్లకు కత్తులు కట్టుకొని
కోడిపుంజులు
పోరాడి...

రక్తపు మడుగుల్లో పడి
గిలగిల
కొట్టుకుంటుంటే
పందెపు రాయుళ్లకు
సంబరం...
రాజకీయనేతలకు
ఆదాయం...

ఔను నేలకొరిగే
వరకూ...
చివరి రక్తబొట్టు
వరకూ...
పోరాడే ఆ
మూగజీవులు



గెలిస్తే కొందరి జేబులు
నిండు
ఓడిపోతే ఓనర్ల పొట్టలు
నిండు

ఈ పండుగలకు
బలైపోయే...వీటికే
మాటలొస్తే శపించేది
ప్రభుత్వాన్నే...
వేడుకునేది...పందెపు
రాయుళ్లనో
మా కాళ్లకు కత్తులు
కట్టొద్దని...
మా రక్తంపై నాట్యం
చేయొద్దని...

మా ప్రాణాల
పునాదులపై
కోట్ల కోటలు
నిర్మించవద్దని...
పందెపు కోళ్లపై
కాసింతైనా కనికరం
చూపించమని
కరుణను
కురిపించమని...



కవి రత్న
సాహిత్య ధీర,
సహస్ర కవి భూషణ్,
**పోలయ్య కూకట్లపల్లి,**
అత్తాపూర్, హైదరాబాద్

## "దార్శనికుడు లయన్స్ వ్యవస్థాపకుడు

# మెల్విన్ జోన్స్



**నవతరం- శ్రీకాకుళం**

భావితరాలకు ఏఏ రంగాలలో సేవలు అవసరమో గుర్తించిన గొప్ప దార్శనికుడు మెల్విన్ జోన్స్ అని హర్షవల్లి లయన్స్ క్లబ్ వ్యవస్థాపకులు హారికా ప్రసాద్ అన్నారు. హర్షవల్లి లయన్స్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రసాద్ పాల్గొని మాట్లాడారు.

ప్రపంచవ్యాప్తంగా 200 దేశాలలో 50 వేల లయన్స్ క్లబ్ శాఖలు విస్తరించి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని పేర్కొన్నారు.

లయన్స్ ప్రాంతీయ డి.సి వావిలపల్లి జగన్నాథ నాయుడు మాట్లాడుతూ మెలివిన్ జోన్స్ మహానుభావుడు లేని లయన్స్ క్లబ్ ను ఊహించుకోవడం కష్టమని అన్నారు.

శ్రీకాకుళం నగరంలొ మరిన్ని సేవలు అందించే విధంగా కార్యాచరణ రూపొందిస్తున్నామని వారు చెప్పారు.

ఈ సందర్భంగా మెల్విన్ జోన్స్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఆయన సేవారంగంలో ప్రపంచానికి అందించిన విశిష్ట సాంప్రదాయాలను కొనియాడారు.

ప్రపంచ మానవాళిని పట్టి పీడిస్తున్న శారీరక రుగ్మతలకు, ఆకలి బాధలకు, పేదరికానికి ఎదురొడ్డి పోరాడాలని, ప్రకృతి వైపరిత్యాలు సంభవన సందర్భాలలో మానవాళిని ఆదుకోవాలని, పర్యావరణాన్ని పరిరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని మెల్విన్ జోన్స్ పిలుపునిచ్చారు అన్నారు.. అందుకై ఉన్నత ప్రమాణాలతో అంతర్జాతయస్థాయిలో స్వచ్ఛంద సంస్థ ను ప్రారంభించిన మేల్విన్ జోన్స్ అందరికీ ఆదర్శ ప్రాయుడు అని వక్తలు కొనియాడారు..

ఈ కార్యక్రమంలో హర్షవల్లి లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు లయన్ తర్లాడ అప్పలనాయుడు , క్లబ్ కోఆర్డినేటర్ పాలిశెట్టి మధుబాబు మరియు ఇతర లయన్స్ సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో వైద్య విద్యను ప్రైవేటీకరించేందుకు

# కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న పీపీపీ

**నవతరం- శ్రీకాకుళం**

(ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం) విధానంపై వైకాపా శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.

పీపీపీ విధానంలో వైద్య కళాశాలలను ప్రైవేటీకరించే ఉత్తర్వుల కాపీలను భోగి మంటల్లో వేసి దగ్ధం చేయాలని ఆయన పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. 2024 ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కృష్ణదాస్ విమర్శించారు. "సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు ఇంటి స్థలంతో పాటు, నిర్మాణానికి రూ.4 లక్షలు ఇస్తామన్న హామీ ఏమైంది? నిరుద్యోగులకు ఉపాధి కల్పించకపోతే నెలకు రూ.3 వేల భృతి ఇస్తామన్నారు.. ఆ ఊసే కనపడటం లేదు" అని ఆయన ప్రశ్నించారు.

ఎన్నికల ముందు 'రామరాజ్యం' తెస్తామని చెప్పి, ఇప్పుడు 'రాక్షస పాలన' సాగిస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు.

# ప్రజలందరూ సంతోషంగా సంక్రాంతి జరుపుకోవాలి

## వైయస్సార్సీపి జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధన రావు

**నవతరం- పలాస**



తెలుగువారి పెద్ద పండుగ సంక్రాంతి పురస్కరించుకొని వైయస్సార్సీపి జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధనరావు పలాస నియోజకవర్గ ప్రజలకు మకర సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు ఆయన తెలియజేశారు. తెలుగువారి సంస్కృతి, సాంప్రదాయాలను అద్దం పట్టే సంక్రాంతి వేడుకలను అందరూ సంతోషంగా జరుపుకోవాలన్నారు. ప్రతి ఇంటా భోగభాగ్యాలు కలగాలని, పాడిపంటలు అభివృద్ధి చెందాలని, ఆయురారోగ్యాలతో సంతోషంగా భోగి, సంక్రాంతి, కనుమ పండగలను బంధుమిత్రులతో కలిసి ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## అంగన్వాడి కేంద్రంలో ఘనంగా

# ముందస్తు సంక్రాంతి సంబరాలు

**నవతరం- శ్రీకాకుళం**



పట్టణంలోని గుజరాతీ పేట అంగన్వాడి కేంద్రంలో తోటవీది, పాత పోస్టాఫీసు -1, ఐసిడిఎస్ అర్బన్ సెక్టార్ ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రంలో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఐసిడిఎస్ సిడిపిఓ నాగమణి, సూపర్ వైజర్ యశోద ముఖ్య అతిథిగా హాజరై, సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను, సాంప్రదాయ కార్యక్రమాలను వివరించారు. అంగన్వాడి కేంద్రంలో వివిధ రకాల ముగ్గులు, అలంకరణలతో పాటు, చిన్నారుల వేషధారణలతో కూడిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. తల్లులకు ముగ్గుల పోటీలు పోటీలు నిర్వహించారు, చిరు కానుకలతో అభినందించారు.

ఈ కార్యక్రమాన్ని అంగన్వాడి సిబ్బంది ఎ. రమణమ్మ, కె. క్రిష్ణవేణి, ఆయాలు పిల్లలు తల్లిదండ్రులు విజయవంతంగా నిర్వహించి ప్రజల మన్ననలు పొందారు. సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు.

## మాజీ మంత్రి గుండ అప్పలసూర్యనారాయణకు నివాళులు

### అంతర్జాతీయ మానవహక్కుల సంఘం రాష్ట్ర సివిల్ రైట్స్ చైర్మన్ కరణం తిరుపతి నాయుడు

**నవతరం- శ్రీకాకుళం**



మాజీ మంత్రి సీనియర్ టి. డి. పి నాయకులు అజాత శత్రువు గుండ అప్పలసూర్యనారాయణ అకాల మరణం చాలా బాధాకరం అని అతని ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబ సభ్యులుకు ప్రగాఢ సంతాపాన్ని తెలియచేస్తున్నాము. అంతర్జాతీయ మానవహక్కుల సంఘం రాష్ట్ర సివిల్ రైట్స్ చైర్మన్ కరణం తిరుపతి నాయుడు.

# భోగభాగ్యాలు కలగాలి

### పలాస జిల్లా కేంద్ర సాధన కమిటీ కన్వీనర్ దువ్వాడ శ్రీధర్ (బాబా)



**నవతరం-పలాస**

భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను ప్రజలు సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ప్రముఖ న్యాయవాది, పలాస జిల్లా కేంద్ర సాధన కమిటీ కన్వీనర్ దువ్వాడ శ్రీధర్ (బాబా) కోరారు. ఈ ఏడాది పాడి, పంటలు బాగా ఉండి రైతులు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ.. ప్రతి ఇంట బాగుభాగ్యాలు కలగాలని, ప్రజలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆయన అభిలాషించారు.

# ఖ్యాతి వృద్ధాశ్రమంలో వృద్ధులకు సంక్రాంతి కానుక

**నవతరం- శ్రీకాకుళం**




స్థానిక ఖ్యాతి వృద్ధాశ్రమంలో ఉన్న అనాథ వృద్ధులకు యాభైవేల రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకులను, ఇతర వస్తువులను శ్రీకాకుళం గ్రేస్ హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ సభ్యుల బృందం ఆశ్రమ ప్రతినిథి డాక్టర్.ఆర్. శ్రావణి ద్వారా మంగళవారం అందజేశారు. అనాధ వృద్ధులు అందరిలా కాకుండా, తమకి ముందే సంక్రాంతి పండగ వచ్చిందని సంబర పడుతూ ఆనంద భాష్పాలతో కృతజ్ఞతలు తెలియజేసారని, వారి ఆనందానికి మంత్రముగ్ధుల మయ్యామని, గ్రేస్ హెల్పింగ్ హాండ్స్ సభ్యులు తెలిపారు. ప్రతి సంక్రాంతికి ఇక్కడ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఏడాదిలో అనేక ప్రాంతాలలో నిస్సహాయులకు మా వంతు సహాయసహకారాలందిస్తున్నామన్నారు. అనంతరం ఆశ్రమ నిర్వాహకురాలు శ్రావణి మాట్లాడుతూ ఆశ్రమంలో నివాసముంటున్న వీరికి ముందే పండగ వచ్చిందని, వారి కళ్ళల్లో ఆనందమే మాకు ముఖ్యమని, దాతలకు, గ్రేస్ హెల్పింగ్ హాండ్స్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలన్నారు. కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకురాలు దాసెట్టి.హేమలత, ప్రతినిధులు విజయలక్ష్మి, తేజేశ్వరరావ్, గోవింద రాజులు, జనార్ధనరావు మాస్టర్లు, కె. సోమేశ్వరరావు, పి. రమణ, వై.వి.రమణ పాల్గొన్నారు.

# మా ప్రయాణం ధర్మాన కుటుంబంతోనే

## - మార్పు ధర్మారావు

**నవతరం- శ్రీకాకుళం**



ఈ మధ్యకాలం లో మా కుటుంబం పై వస్తున్న కొన్ని కథనాలు ఎవరెవరో వివిధ మాధ్యమాల్లో ప్రచారం చస్తున్నారు అవన్నీ పూర్తిగా అవాస్తవం అని తెలియజేస్తున్నాను. ఎన్నో సంవత్సరాలుగా మార్పు కుటుంబం , ధర్మాన కుటుంబం కి ఎంతోనమ్మకంగ వుంది, ఎల్లప్పుడూ ఉంటుంది అని కూడా మీకు తెలియజేస్తున్నాను. వ్యక్తులకి, పార్టీలకి, రాజకీయాలకి, కులాలకి అతీతంగా ధర్మాన కుటుంబంతో మా కుటుంబానికి ఏంతో అనుబంధం కలిగి ఉంది. ఎవరో వచ్చారనో కలిశారనో కొంతమంది దాన్ని వేరు చెయ్యడానికి చుసిన అది ఎప్పటికి జరగదు, ఆయనకి మా పట్ల ఉన్న విశ్వసనీయత ఎప్పటికి పోదు, ఆయనే మా రాజకీయ గురువు, ఎప్పటికి ఆయనే మా నాయకుడు. ఈ మధ్యకాలం లో ఆయనపైన కొంతమంది రాజ్యాంగబద్దమైన పదవుల్లో ఉండి కులం పేరుతొ రాజకీయాలు చేస్తూ, ధర్మాన కుటుంబాన్ని తరచూ అనుచిత వ్యాఖ్యలు చేస్తూ విమర్శించడం తగదు. ధర్మాన కుటుంబం పైన విమర్శించే అంత స్థాయి శ్రీకాకుళం లోనే కాదు ఈ రాష్ట్రం లో కూడా ఎవరికి లేదు. మా లాంటి వాళ్ళకి విమర్శ కి ప్రతివిమర్శ చెయ్యడం పెద్దపని కాదని కానీ దిగజారి మాట్లాడం మా నాయకుడు మాకు నేర్పించలేదు, కేవలం విలువలతో కూడిన రాజకీయం చెయ్యడం మాత్రమే మా కుటుంబం ధర్మాన ప్రసాద రావు గారి దగ్గర నేర్చుకున్నాం. రాజకీయాల్లో ఉన్నంతవరకు అన్నిటికీ అతీతంగా కేవలం ధర్మాన కుటుంబం తోనే మా పయనం అని తెలియజేస్తున్నాను.

మార్పు.ధర్మారావు మాజీ ఉపాధ్యక్షులు జిల్లా ప్రజా పరిషత్ - శ్రీకాకుళం జిల్లా, మార్పు.పృధ్వీరాజ్ జిల్లా యువత అధ్యక్షులు వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ - శ్రీకాకుళం జిల్లా

Printed by **SIRIGIRI VARADARAJU**, and published by **SIRIGIRI VARADARAJU**, on behalf of **SIRIGIRI VARADARAJU**, and printed at : Kranthi Publications, D.No.2-504/1, **Aditya Nagar** Colony, **Arasavilli,** Srikakulam,Srikakulam dist. ANDHRA PRADESH STATE - 532 401, **Published at :** Kranthi Publications, D.No.2-504/1, Srikakulam dist. ANDHRA PRADESH STATE - 532 401, Editor : **SIRIGIRI VARADARAJU**, Email: navataramraju@gmail.com, **Cell : 9959007255, 8340844777**